# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జామెట్రీ బాక్సుల పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్25:** శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి, రాంనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు నేడు జామెట్రీ బాక్సులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దమ్మలవలం రామారావు సౌజన్యంతో జరిగింది.పరీక్షల సమయంలో జామెట్రీ బాక్సులు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని సంధ్యారాణి ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఈ వితరణ ఉపయోగపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు తమ సంస్థ తరఫున నగదు పారితోషికం (నగదు బహుమతి) అందిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రమణ,పాఠశాల ఉపాధ్యాయులు మాధవి,భవాని తదితరులు పాల్గొన్నారు.

# ఐజెయు (టీయూడబ్ల్యూజె) జిల్లా జాయింట్ సెక్రెటరీగా బాదావత్ బాలాజీ నాయక్ ఎంపిక



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్25:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా సీనియర్ రిపోర్టర్ బాదావత్ బాలాజీ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వరంగల్‌లోని హంటర్ రోడ్ వద్ద గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఐజెయు జిల్లా స్థాయి విస్తృత సమావేశం జరిగింది.జిల్లా కమిటీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో కొంతమంది సీనియర్ జర్నలిస్టులను ఐజెయు కమిటీలోకి నూతనంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఐజెయు లో చురుకుగా పనిచేస్తున్న బాదావత్ బాలాజీ నాయక్‌ను తెలంగాణ రాష్ట్ర ఐజెయు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జాయింట్ సెక్రెటరీ బాదావత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, ఐజెయు నేతలు తనపై ఉంచిన నమ్మకంతో ఈ పదవికి ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమం వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు.జిల్లా కమిటీతో కలిసి యూనియన్ లక్ష్యాలను చేరుకోవడానికి పాటుపడతానని హామీ ఇచ్చారు. విస్తృత సమావేశంలో జిల్లాలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చ జరిగింది.రాబోయే రోజుల్లో యూనియన్ చేపట్టాల్సిన కార్యక్రమాలు, కార్యచరణ ప్రణాళికపై చర్చించారు.కొత్త సభ్యత్వాల నమోదు, పాత సభ్యత్వాల పునరుద్ధరణ అంశాలపై దృష్టి సారించారు. ముఖ్యంగా, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.